# న్యాయానికి కళ్లున్నాయా?

– యస్. యస్. గంటి

ఈ రోజు నైలక్స్ చీర కట్టుకో'' ఆ సాయంత్రం భర్త అన్నాడు అపర్ణతో.

''ఎందుకులెద్దురూ? సాయంత్రం పూట. అందులో వంట కూడా చెయ్యాలి''

''సరే నా కోరిక ఎప్పుడు అవుననన్నావు కనుక'' నిష్ఠూరంగా అన్నాడు శేషగిరి.

పిల్లలిద్దరూ ఆడుకుందుకు బయటకు వెళ్లారు.

అపర్ణ బివిఎస్సి అయిన తరువాత లేబరేటరీ టెక్నీషియన్స్ కోర్సు రెండు సంవత్సరాలు ఇన్స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్‌లో కంప్లీటు చేసింది. విర్గోసా లేబరేటరీస్ (జర్మనీ దేశానిది)లో లేబ్ టెక్నీషియన్‌గా పని చేస్తోంది.

''నా వ్యాపారం బాగానే సాగుతోందిగా. ఉద్యోగం మానేయ్'' ఓసారి అన్నాడు శేషగిరి.

''వ్యాపారంలో వచ్చినంత రాకపోవచ్చుగానీ మా లేబ్‌వాళ్లు బాగానే ఇస్తారు. వర్కింగ్ కండిషన్స్ బాగుంటాయి. ఎందుకు వదలడం?''

అపర్ణ కొన్ని విషయాల్లో చాలా పట్టుదలగలది.

శేషగిరి ఊరుకున్నాడు.

అపర్ణ రెండేళ్లు సెలవుపెట్టి ఎమ్ఎస్సీ పరీక్ష పాసైంది.

అది వద్దని గట్టిగానే చెప్పాడు శేషగిరి.

''ఫీజు మా లేబరేటరీవాళ్లే కడతారు. కాగా ఈ రెండేళ్లు జీతం వుండదు. ఎలాగూ ఉద్యోగం మానేయ్యమన్నారు కాబట్టి ఇది అదే అనుకోండి'' అంది.

తర్వాత పిహెచ్‌డికి రిజిస్ట్రేషన్ చేస్తే శేషగిరి రెండురోజులు మాట్లాడలేదు.

''నైలెక్స్ చీర కట్టుకోమన్న చిన్న కోరిక తీర్చుద్దామనుకుంది అపర్ణ. పోనీ ఇంతలో ఏం పోయింది?

అది ప్రాణాంతకమవుతుందని అప్పుడామె అనుకోలేదు. నిప్పు రూపంలో మృత్యువు వుందని తెలీలేదు.

★★★

ప్రైవేటు నర్సింగ్‌హోమ్‌లో అపర్ణను చేర్చుకోలేదు. అది బర్న్ యాక్సిడెంట్. గవర్నమెంటు ఆసుపత్రికి తీసుకుపొమ్మన్నారు.

గవర్నమెంటు ఆసుపత్రి జనంతో కిటకిటలాడుతూ వుంది. ఇనుప మంచాలు. మంచాల ప్రక్కన తలుపులూడిపోయిన పెట్టెలాంటి అల్మారాలు. వరండా అంతా ఉమ్ములు. భరింపరాని మలమూత్రాల వాసన.

గోడలు పెళ్లలూడి మశూచి వచ్చిన మనిషి మొహంలా భయంకరంగా వున్నాయి.

పోలీసులు వచ్చారు.

మేజిస్ట్రేట్ వచ్చాడు అపర్ణ వాంగ్మూలం తీసుకోవడానికి.

అప్పుడే పిజిలో చేరిన ఓ మాదిరి కుర్ర డాక్టర్ అపర్ణను చూసి ఓ అడుగు వెనక్కు వేసాడు.

ఒంటినిండా కాలిన గాయాలు, బొబ్బలెక్కిన శరీరం కొన్నిచోట్ల పగిలి నీరు, రక్తం, మాంసం బయటకు కనబడుతూ భయంకరంగా వుంది.

మాంసం ఉడికినట్లు కమురు వాసన.

ముఖం కాలి నల్లగా భయంకరంగా మారింది. ఒక కన్ను సగం మూసుకుపోయింది. వెంట్రుకలు తల వెనుక భాగం కాలిపోయింది.

పిజి డాక్టర్ ఆమెను పరీక్షించాడు. ఆమె వాగ్మూలం ఇచ్చే స్థితిలో వున్నట్లు ధృవీకరించాడు మానసికంగా, శారీరకంగా.

పోలీసు ప్యాడు, కాగితాలు ఇచ్చాడు మేజిస్ట్రేట్‌కు.

రొటీన్ ప్రశ్నలు-సమాధానాలు.

ఎన్నో కేసులు చూసి ముదిరిపోయిన మేజిస్ట్రేట్‌గానీ, పోలీసుగానీ ముఖంలో ఏ భావం చూపించలేదు.

''అయితే ఇది ప్రమాదవశాత్తు జరిగిందంటారు?'' విసుగ్గా అడిగాడు మేజిస్ట్రేట్.

''గ్యాసు అంటుకుని నైలెక్స్ చీరకు అంటుకుంది'' అంది అపర్ణ.

''మీవారు?''

''ఆయన దేవుడు''

చిన్నగా నవ్వుకున్నాడు మేజిస్ట్రేట్. కిరసనాయిలు మీద పోసి అంటించినా చాలామంది ఆడవాళ్లు అలాగే చెప్తారు.

అలా చెప్పకపోతే భర్తను పోలీసులు అరెస్టు చేస్తారు. తర్వాత పిల్లలు అనాధలైపోతారు.

వాళ్లు వెళ్లిపోయారు.

శేషగిరి లోపలకు వచ్చాడు.

చిన్నపిల్లాడిలా ఏడుస్తున్నాడు.

''డాక్టర్ నా అపర్ణ బ్రతుకుతుందంటారా?''

''మానవ ప్రయత్నం చేద్దాం. చాలా కేసులు నయమయ్యాయి''

అపర్ణకు మంటల బాధ ఎక్కువయి అరుస్తుంటే సెడేషన్ ఇచ్చారు. ఆమె మత్తులోకి జారుకుంది.

అపర్ణ మగతలోకి జారుకోగానే శేషగిరి బయటకు వచ్చాడు. కన్నీళ్లు కర్చీఫ్‌తో తుడుచుకున్నాడు.


ఆటో పిలిచి ''ఆగాపురా పోనియ్'' అన్నాడు విజిలేస్తూ.

అతని ఇల్లు ముషీరాబాద్‌లో వుంది. ఆటో ఆగాపురా వైపు వెడుతోంది జాలీగా.

అపర్ణ ప్రమాదవార్త వినగానే కూకట్‌పల్లిలో వున్న శేషగిరి అక్క పరుగెత్తుకుంటూ వచ్చింది. ఆమె పేరు అనసూయ.

''ఏమైందిరా?''

''చెబితే వినలేదక్కా. నైలెక్స్ చీరతో వంటింట్లోకి వెళ్లకే అన్నాను. వినలే. అంటించుకుని ప్రాణం



మీదకు తెచ్చుకుంది''

''అవునా నాయనా! నీ మాట ఎప్పుడు వింది కనుక. రణపెంకి. ఉద్యోగం చేస్తూ నాలుగువేలు సంపాదిస్తోందిగా. అదీ గీర. ఎమ్ఎస్సీలు, పిహెచ్‌డీలు. అంతా నీ రాతరా బాబూ''

అసూయ, ద్వేషం, కసీ కలగాపులగం చేసి కొద్దిగా తమ్ముడి మీద ప్రేమతో రంగరించి గుమ్మరించింది. శేషగిరి అక్క అనసూయ-ఆవిడను తెలిసిన వాళ్లంటారు ఆ పేరులో రెండో అక్షరం అనవసరమని.

ఆటో ఆగాపురాలో ఆగింది.

మోడరన్‌గా కట్టిన ఇల్లు.

బెల్ నొక్కాడు శేషగిరి.

తలుపు తెరుచుకుంది.

కళ్లకు మస్కారా, చేతిగోళ్లకు పెయింట్, పెదాలకు దోర ఎరుపు లిప్‌స్టిక్, ఒంటిగీత కాటుక, తెల్లటి జరీ బుటాల వాయిల్ చీర. ఆమె రంజిత. సిగరెట్ ప్యాకెట్‌లో వుండే మెరుపు కాగితంలా జిగేల్‌మంది.

''రంజీ ఆస్పత్రిలో ఏక్ట్ చేయలేక చచ్చా. చాలా టెన్షన్‌గా వుంది. ఒక పెగ్ కొట్టు'' అన్నాడు శేషగిరి.

ఫ్రిజ్‌లోంచి బ్లాక్‌లేబుల్ తీసి గాజుగ్లాసులో సగం పోసి నాలుగు ఐస్‌ముక్కలు వేసి ఇచ్చింది. ఓ ప్లేటులో మిక్చర్ వేయించి కారం చల్లిన జీడిపప్పు పెట్టింది.

''అంతా అనుకున్నట్టే జరిగిందా?''

శేషగిరి గబుక్కున మొత్తం తాగేసి గుప్పెడు మిక్చర్ నోట్లో పోసుకుని అన్నాడు.

''అంతా అనుకున్నట్టే జరిగింది. పిచ్చిముండ. నేను చెప్పమన్నట్టే చెప్పింది. ప్రమాదవశాత్తు కాలింది అంది. నేను వెనకాలగా వెళ్లి నేలమీద జీరాడుతున్న చీరకు నిప్పు అంటించినట్లు తెలిసినట్లులేదు. మళ్లీ ఎంఎస్సీ పీజీ పైగా పిహెచ్‌డి రిజిస్ట్రేషన్'' కసిగా అన్నాడు శేషగిరి.

''మరి ఇన్సూరెన్స్ వాళ్లకి అనుమానం రాదుగా?''

శేషగిరి రెండు నిముషాలాగి అన్నాడు.

''కొన్నినెలలపాటు క్లయిమ్ చేయను. పాలసీ సంవత్సరానికి ఓసారీ ప్రీమియం కట్టేది. ఇంకో ఆరునెలల్లో నోటీసు వస్తుంది. అరే మా ఆవిడకు లైఫ్ పాలసీ వున్నట్లు నాకు తెలీదే అని అప్పుడు క్లైము పెడతాను. అప్పటికి ఇది ఎలాగూ వుండదు''

''చస్తుందంటావా?''

''డాక్టర్‌ని అడిగాను. సెవెంటీ పర్సెంట్ బర్న్. ఇలా బర్న్ అయి బతికినవాళ్లు ఎవరూ వుండరుట. కొన్ని కేసులు రెండు మూడు నెలలు కూడా వుండి అప్పుడు హరీ అంటారుట. మనకి తొందరేముంది. అది ఎన్నాళ్లు ఎక్కువ వుంటే మనకు అంత సేఫ్టీ. ఓపిక పడితే లక్షలూ. ఆ తరువాత మనమిద్దరమే''

''పిల్లలు?''

''ఆ వాళ్లా? మా అక్కయ్య వాళ్లింట్లో వుంటార్లే. ఏదో నెలకింతని పడేదాం''

''ఇక్కడకు రావడం పోలీసులు చూసారా?''

''ఏడ్చారు! వాళ్లకు అంత తెలివి కూడానా? పిక్‌పాకెట్‌గాళ్ల దగ్గర, రాంగ్‌సైడ్ వాళ్ల దగ్గర మామూళ్లకి అది ఎప్పుడో ఖర్చయిపోయి వుంటుంది'' శేషగిరి హేళనగా అన్నాడు.

దూరంగా మోటార్‌సైకిల్ స్టాండువేసి శేషగిరి రంజిత ఇంటికి వెళ్లడం చూసిన పోలీస్ ఎస్ఐ స్టాండు తీసి అపర్ణ వున్న ఆసుపత్రికి బయలుదేరాడు.

ఆసుపత్రికి వెడుతూ ''సమ్‌థింగ్ రాంగ్'' అనుకున్నాడు.

★★★

అపర్ణకు సెడేషన్ ఎఫెక్ట్ తగ్గడంతో తెలివి వచ్చింది. కాలిన గాయాలు మంట పెడుతున్నాయి.

నెమ్మదిగా ఆమె ఆలోచనలు పిల్లల మీదకు

మళ్లింది.
తనకేమయినా అయితే పిల్లలు ఏమవుతారు?
విర్గోసాలో తను చేస్తున్న ఎక్స్‌పెర్‌మెంట్ పేపర్లు బీరువాలో వున్నాయి.
ఇంక్యుబేటర్‌లో మీడియాలో పెంచుతున్న బాక్టీరియా!
ఆఫ్రికాలో ఉప్పెనలా వచ్చి తగ్గిపోయే ఇబోలాలాంటిదే ఇండియాలో కనిపించింది. ఇంకా కొంత వర్క్ వుంది.
అది మామూలు స్టెయిన్‌కి కనబడదు.
ఏసిడ్ ఫాస్ట్. బేసిలై చేస్తే దాంట్లో కనబడ్డాయి గొలుసు గొలుసుగా వైరస్‌లు.
తనకీ ప్రమాదం ఎలా జరిగింది?
''నువ్వు ఖచ్చితంగా చెప్పాలి అపర్ణా! ఏమైనా అనుమానం వస్తే పోలీసులు నన్ను అనుమానిస్తారు ముందు. నేను జైలులో, నువ్వు ఆసుపత్రిలో- పిల్లలు అనాధలైపోతారు'' శేషగిరి ప్రాధేయపడ్డాడు మేజిస్ట్రేట్ రాకముందు .
నిజమేకదా!
కానీ శేషగిరి నైలెక్స్ చీర ఎందుకు కట్టుకోమన్నాడు. అదీ పడకగదిలో కాదు. వంటింట్లో. ఈ మధ్యన తను రిసెర్చ్‌లో పడి సంసారాన్నే మరచిపోయింది. శేషగిరీ అంతే.
మరి ఈ కొత్తరకం వైరస్ ఆర్‌హెచ్ పాజిటివ్ వాళ్లకే వస్తుంది. శేషగిరిది ఆర్‌హెచ్ పాజిటివ్. పోనీ దీనికి ఏదో పేరుండాలి కాబట్టి వైరస్ శేషు అని పెడదాం అనుకుంది.
అదంతా ఇప్పుడు కలలా వుంది. కలగాపులగంలా వుంది.
ఈ వైరస్ ఆర్‌హెచ్ పాజిటివ్ వాళ్లకు రక్తంద్వారా ఎక్కిస్తే: ప్రమాదంలేదు. నోటిద్వారా, జీర్ణకోశంలోకి చేరి పాంక్రేయస్‌ను ఇరవైనాలుగు గంటల్లో నాశనం చేస్తుంది. తరువాత లివర్‌లో చేరి దాన్ని డామేజ్ చేస్తుంది. రోగి ఏదీ తినలేడు. తాగలేడు. ఇవి 37సి కన్నా 80సి దగ్గర బాగా మ్యూటేడ్ అవుతాయి. పెరుగుతాయి.
దీనికి విరుగుడు కనుక్కోవాలంటే-
ఎలా తనిక్కడ ఆసుపత్రిలో నిస్సహాయంగా.
అప్పుడు వచ్చాడు ఇనస్పెక్టర్.
''మేడమ్ మీకు ఆగాపురాలో ఇల్లుందా?''
ఆగాపురా- ఆగాపురా! ఎక్కడో విందే? శేషగిరికి ఫోను చేసేది ఒకావిడ ఇఎస్ఐ ఇనస్పెక్టర్‌నంటూ.
హఠాత్తుగా మనసు పొరలు ఛేదించుకుంటూ శూలంలా గుండెలో గుచ్చుకుంది.
ఆ గొంతు వినగానే రాత్రయినా పగలయినా శేషగిరి పరుగెత్తుకువెళ్లేవాడు ఇఎస్ఐ వాళ్లతో పని అంటూ. వాళ్లు రాత్రి పని చేస్తారా?
మరి ఆ సాయంత్రం శేషగిరి తన వెనుకే కింద కూర్చుని... ఓ మైగాడ్ శేషగిరి తన చీర అంటించాడా?
ఎందుకు?
ఆమెకు గుర్తుకు వచ్చింది.
తన మినీ లేబరేటరీ ఇంట్లో ఏర్పాటు చేసుకున్నది. తన పరిశోధనా... ఇవన్నీ ఇన్సూర్ చేసింది పదిలక్షలకు. ప్రీమియం విర్గోసా కడుతుంది.
తనకేమైనా అయితే పదిలక్షలు శేషగిరికి వస్తాయి. తన రీసెర్చ్ పేపర్లు లేబరేటరీ పరమవుతాయి.
ఇప్పుడు తను పోతే శేషగిరికి పదిలక్షలు.
మంచు విడినట్లు అంతా విడిపోతోంది.
''ఇనస్పెక్టర్! ఇప్పుడు మా ఆయన ఇంట్లోనే వున్నారా?''
ఇనస్పెక్టర్ అనుమానంగా అడిగాడు.
''ఎందుకడిగారు?''
తొందరగా ఆలోచించుకుంది.
ఈ పోలీసులకు అనుమానం రాకూడదు. వస్తే శేషగిరిని అరెస్టు చేస్తారు. సంవత్సరాల తరబడి ఇన్వెస్టిగేషన్స్. ఓసారి కేసు వుంటుంది. ఒక్కోసారి వీగిపోతుంది. లంచం ఇస్తే అంతా ఓకే.
''ఊరికినే?'' బాధగా అడిగింది.
ఆయన ఆగాపురాలో ఎవరింటికి వెళ్లారు? మనసులో అగ్నిపర్వతం బద్దలైంది అపర్ణకు.



## నక్సలైటును కాను!


'ఒరేయ్ రిక్షా' అఖండ విజయంతో శిష్యుడ్ని హీరో చేసిన గురువుకు కూడా మంచి పేరొచ్చింది. పీపుల్స్ స్టార్‌గా ప్రసిద్ధి కెక్కిన నారాయణమూర్తిని చాలామంది విప్లవకారుడు, నక్సలైటు అని అనుకుంటున్నారు! 'నేను ప్రజల మనిషిని, మామూలు మనిషిగా అష్టకష్టాలు పడ్డవాడిని... నాకు రాజకీయాల మీద ఆసక్తి లేదు. ప్రజల కోసం నా ప్రాణమైనా ఇవ్వడానికి సిద్ధంగా వున్నాను. నా చిత్రాలన్నీ విప్లవాత్మకంగా వుండవచ్చు... నేను మాత్రం విప్లవ కారుడ్ని కాను సుమా!' అన్నాడీమధ్య 'అరణ్యం' షూటింగులో!

-కృష్ణాజీ

ఎంత మోసం! కుట్ర! శేషగిరి అతి భయంకరమైన వైరస్‌కన్నా భయంకరమైనవాడు.
ఈ వైరస్‌ను నాశనం చేయాలి! ఎలా?
నాగుపాముతో కాపురం చేసిందా ఇన్నాళ్లూ? తనకేమయినా అయితే శేషగిరి పిల్లల్ని రోడ్డుమీద వదిలేస్తాడు. గుట్టు చప్పుడు కాకుండా చంపెయ్యవచ్చు కూడా.
ఎలా మోసపోయింది తను. ఎందుకు కనుక్కోలేకపోయింది. ఏమైంది తన చదువు- తెలివితేటలు?
అది అంతేనేమో!
ప్రపంచాన్ని శాసించే తెలివితేటలున్న సైంటిస్టులు, మేధాసంపన్నులు ఒక మామూలు మనిషి చేతిలో మోసగింపబడిన ఉదాహరణలు ఎన్నో!
శేషగిరి అనే వైరస్‌ను నిర్వీర్యం చేయాలి. నాశనం చేయాలి. ఎలా?
తను ఆసుపత్రిలో నిస్సహాయంగా...
ఆమె మెదడు తీవ్రంగా ఆలోచిస్తోంది.

★★★

డాక్టర్ ఆ ఉదయం వచ్చాడు. అపర్ణ గాయాలు చూసాడు. మామూలు సెడేషన్ ఇవ్వబోతే వద్దంది అపర్ణ.
గాయాల నరకయాతన కన్నా నమ్మి మోసపోయానన్న బాధ ఉక్కు పిడికిల్లో మనసును నొక్కి నలిపేస్తోంది.
డాక్టర్ బయటకు వెళ్లాడు.
ఏవో మాటలు... శేషగిరి గొంతులా వుంది.
''ఏంటీటెటనస్ ఇచ్చాము. అయినా టెటనస్ వచ్చే అవకాశం ఉంది''
''అదర్‌వైజ్''
''టు టెల్ యూ ఫ్రాంక్‌లీ. షీ ఈజ్ డైయింగ్. ఆమె బతికితే అది ఒక అద్భుతమే. ఏదో కొన్నిరోజులు యాతన తప్ప...''
రూము బయట చప్పుడయింది.
శేషగిరి... ఆ వెనుకే ఒక స్త్రీ... చూసింది అపర్ణ.
''అపర్ణా... ఎలా వుంది?'' బాధను గొంతులో మిళితం చేసి అడిగాడు.
''ఈమె రంజిత. ఇఎస్ఐలో పని చేస్తుంది'' అని తనతో వచ్చిన రంజితను చూపించాడు.
అపర్ణ మెదడు వేగంగా పని చేస్తోంది.
తనకిక కొన్నిరోజులే.
ఈలోపలే ఏదైనా చెయ్యాలి.
అశక్తంగా, వంటినిండా గాయాలతో, చేయి, కాలు కదపలేని స్థితిలో తను- ఏం చేయగలదు?
''అబ్బా ఒక్కటే టెన్షన్. వేడి వేడి కాఫీ దొరుకుతుందా?'' అడిగాడు శేషగిరి.
నెమ్మదిగా అంది అపర్ణ.
''మీకిష్టమైన స్కాల్డింగ్ కాఫీ దొరకదు. మామూలు వేడి...మరుగువేడి కాదు''
''రంజితగారూ! మీరు బయట వుండండి. నేను అయిదు నిముషాల్లో వస్తాను'' శేషగిరి అన్నాడు.
రంజిత బయటకు వెళ్లిపోయింది.



## నిత్యసత్యాలు



'కవిరత్న'
చింతల శ్రీనివాస్

మనలో...
''విశ్వమానవ గుణాలు''
పలుకవెందుకు?
మనలో...
''విశ్వకల్యాణ వీణలు''
★ ★ ★
ఈర్ష్యా... ద్వేషాలు
'పొగలు... సెగలు'
ప్రేమ... ఆదరణలు
లేవెందుకు?

'మానవగుళ్లు... బళ్లు'
★ ★ ★
'కొసమెరుపు'
తరగని...
'కాంతిపుంజ మవ్వాలి'
'కృతజ్ఞత
చెరగని
'స్నేహసంతకమవ్వాలి'.
★ ★ ★

చూస్తుంటేనే...
'బాల్యం..'
అలా వృద్ధాప్యంగా
...మారిపోతుంది
'కృషి' చేస్తుంటేనే...
'జీవన మూల్యం...
అమూల్యంగా
... నిలిచిపోతుంది
★ ★ ★

'కొలిమి'
... వేడిమితో
'లోహం'...
కరిగించడానికి
'చెలిమి'
...చలువతో
'స్నేహం....'
పండించడానికి.
★ ★ ★

శేషగిరి అపర్ణ దగ్గరగా వచ్చాడు. మరీ దగ్గరగా. ఆమె చెవి దగ్గర చెప్పాడు నెమ్మదిగా, గుసగుసగా.

''చూడు మేడమ్! పెద్ద తెలివైనదానివను కున్నావు. శేషగిరి ట్రాప్‌లో పడి చావబోతున్నావు. మహా అయితే ఓ వారం పదిరోజులు... ఇప్పుడు నీకో నిజం చెప్పాలి. నీ చీర అంటించింది నేనే. నువ్వు తొందరగా చావాలని, కాలిన గాయాలతో వున్న నిన్ను నిండు నీటితొట్టెలో నేనే పడేసాను. బొబ్బలెక్కితే తొందరగా శరీరం వుడుకుతుందట కదా. పైన వేడి తగ్గినా శరీరంలో ఆ వేడి శరీరాన్ని ధ్వంసం చేస్తూనే వుంటుందట. బిజినెస్ వెధవకి ఇవన్నీ ఎలా తెలుసా అని ఆశ్చర్యపోతున్నావా?

మీ లేబరేటరీలో మైక్రోబయాలజీ చీఫ్ రస్సెల్ చెప్పాడు. నిజానికి ఇది వాడి ప్లాన్. ఐ విల్ గివ్ యూ క్వార్టర్ మిలియన్ డాలర్స్. ఎంత డబ్బో. నీ నోట్స్‌లన్నీ మీ లేబరేటరీకి కాక తనకి ఇవ్వాలట. అవన్నీ ఫైర్‌లో కాలిపోయాయని చెప్పాలట

ఆ డబ్బు చేతికందగానే స్విట్జర్లాండ్‌కు వెళ్లిపోతా. ఆ తింగరి ముండ రంజిత అనుకుంటోంది నీ ఇన్సూరెన్స్ సొమ్ము కోసం ఇదంతా చేసానని. నీకోసం జర్మనీ నుంచి జిమ్మర్‌మేన్ అనే స్పెషలిస్టును తీసుకురావాలని చూస్తున్నాడు మీ ఎండీ. అది రస్సెల్‌గాడు ఫెయిల్ చేసాడు. ఎంతయినా తెలివైన ల...వే... నీ కడుపుకాల. నీవల్ల కొన్ని లక్షలు నాకు...''

ఒక్కోమాట ఒక్కో తూటాలా అపర్ణ మనసుని తూట్లు పొడిచాయి.

రస్సెల్ మీద తనకీ అనుమానమే మొదటినుంచి. ఈ పేపర్స్ వాడు ఏ అమెరికన్ లేబ్‌కో కొన్ని మిలియన్ల డాలర్లకు అమ్ముకుంటాడు.

పేరు పెట్టని ఈ వైరస్ పరిశోధనలో మందులకు లొంగని ఎన్నో రోగాలకు కొల్లెటరల్‌గా చికిత్స దొరుకుతుంది.

శేషగిరి వెళ్లిపోతూ అన్నాడు.

''రస్సెల్‌గాడు ఆ మందు తనే తయారు చేస్తాడుట. ఫ్లాక్స్ బాగా వచ్చిన తరువాత మన దేశంలో ఈ వైరస్‌ను వేడి నీటి ద్వారా మన సిటీస్ వాటర్‌వర్క్స్‌లో వదులుతాడట. అప్పుడు రస్సెల్‌గాడే దేముడు. కొన్ని వేల కోట్లు సునాయాసంగా సంపాదిస్తాడుట.''

ఒక్కసారి ఉలిక్కిపడింది అపర్ణ.

ఇంత దారుణమైన ప్లానా?

తప్పదు శేషగిరి ఈ లోకంలో వుండకూడదు.

అంతకన్నా ముఖ్యం మళ్లీ తన లేబ్‌కి వెళ్లి ఆ కాగితాలు భద్రం చేయాలి.

ఎలా? తను లేవలేదు.

క్రమంగా మనసులో ఒక ఆలోచన రూపుదిద్దుకుంది.

నెమ్మదిగా అంది శేషగిరితో-

''నేను సుమంగళిగా పోవడమే నా అదృష్టం. అందునా మీ చేతుల మీదుగా. నాదో చిన్న కోరిక. నన్ను మీ చేతుల మీదుగా పోనీయండి. మీరే కర్మకాండ జరపాలి'' కళ్లలో నీళ్లు చిప్పిల్లుతూ వుండగా అందామె.

''రైట్''

''మరి మన లేబ్‌లో అటెండర్, మన పనివాడు అంజయ్యను ఒక్కసారి పంపండి. వాడి మనవరాలి పెళ్లికి నా చేతుల్తో కొంత ముట్టచెప్పాలి''

శేషగిరి వెళ్లిపోతూ అనుకున్నాడు-

''ఈ ఆడాళ్లంతా సెంటిమెంటల్ ఫూల్స్''

★★★

సాయంత్రం అంజయ్య వచ్చాడు.

అతనికి కొంత డబ్బు ఇచ్చింది.

అతను వెళ్లిపోతూ వుంటే చెప్పింది ''అయ్యగారికి మరగే మరగే టీ, కాఫీ తప్పకుండా ఇయ్యి''

''అట్లాగేనమ్మా. మీరు చెప్పినట్లే చేత్తా. మరగే కాఫీ పొద్దున, మరగే టీ సాయంత్రం, రాత్రి మరగే మరగే పాలు. మీరు చెప్పినట్టే చేత్తా. చల్లని తల్లీ బాగా అయి ఇంటికి రా అమ్మా'' అని అంజయ్య వెళ్లిపోయాడు.

''ఒక పని అయింది'' అనుకోగానే ఆమెలో కొత్త ఉత్సాహం వచ్చింది.

''డాక్టర్! ఇక నాకు సెడేషన్ ఇవ్వండి'' అంది అక్కడకు వచ్చిన డాక్టర్‌తో.

నాలుగురోజుల తరువాత-


డాక్టర్ వచ్చినప్పుడు-

''ఇక సెడేషన్ వద్దు'' అంది. ''మా ఆయన వచ్చారా?'' అడిగింది కొంతసేపు ఆగి.

''లేదు. మరో విషయం. జర్మనీ నుంచి జిమ్మర్‌మేన్ అనే స్పెషలిస్టు వస్తున్నాట్ట. అసలు ముందే రావాల్సింది. ఎవరో రావద్దని మెసేజ్ ఇచ్చారట. ఇవాళ పొద్దున ఫ్రాంక్‌ఫర్ట్ నుండి బొంబాయి వచ్చారు. మధ్యాహ్నం ఫ్లైట్‌లో వస్తున్నారు సరాసరి ఇక్కడికే.''

అపర్ణ డాక్టర్ చెప్పినదేదీ వినలేదు. మొదట చెప్పిన లేదు' అన్నమాట తప్ప.

అంజయ్య తను చెప్పినట్టే చేసాడా? శేషగిరి వేడి..



### పనికిరాను

నేను అసలు సినిమాకి పనికిరాను అని కొట్టిపారేసిన వాళ్లే నన్ను కథానాయికగా పెట్టి చిత్రాలు నిర్మించి లక్షలు గడించారు... నేను అచ్చం మా పిన్ని హేమమాలినిలా వుండకపోయినా... నాకంటూ ఓ గ్లామరుంది. హిందీ చిత్రాలలో వేషాలు రాకపోయినా, తెలుగు నిర్మాతలు వేషాలు ఇవ్వకపోయినా తమిళ చిత్రాలలో ప్రోత్సహిస్తూనే వున్నారు. ఎలాగైనా భారత నటిగా ఆస్కారు అవార్డు పొందాలని అనుకుంటున్నాను.... అంటోంది మధుబాల! 'ఏ స్కోరూ... లేకపోయినా... ఆ ఆస్కారు... వస్తుందిలే!'

-కృష్ణజీ



వేడి పానీయంతోపాటు తన ఇంక్యుబెటర్‌లో మీడియంలో పెరుగుతున్న పేరు పెట్టని (వైరస్ శేషు) వైరస్‌ను అతి చిన్న క్వాంటిటీ కలిపాడా? మీడియం జున్నులా వుంటుంది. ఓ చిన్న స్పూన్‌లో తీసుకుని కలపమంది. అంజయ్య నమ్మినబంటు.

మూడుగంటలకు జిమ్మర్‌మేన్ వచ్చాడు. ఆయనతోపాటు విర్గోసా లేబరేటరీ అధినేత కూడా వచ్చాడు.

అపర్ణను పరీక్ష చేసిన తరువాత అన్నాడు.

''అపర్ణ భర్తను అభినందించాలి కాలగానే నీళ్ల టబ్‌లో వేసినందుకు. ఇంటర్నల్ డేమేజీ వుంటుంది బర్న్ కేసులో. అది చాలా తగ్గిపోయింది నీళ్ల టబ్‌లో వేయడంవల్ల''

విర్గోసా అధినేత అన్నాడు.

''ఎంత ఖర్చయినా ఫర్వాలేదు. మా లేబ్ భరిస్తుంది. ఆమె బ్రతకాలి.''

''అదే మన లక్ష్యం'' జిమ్మర్‌మేన్ అన్నాడు.

పాపం శేషగిరి...

నీటిలో వేస్తే తొందరగా చస్తుందనుకున్నాడు.

★★★

అయిదోరోజు శేషగిరిని ప్రైవేటు నర్సింగ్ హోమ్‌లో చేర్చారు. ఏదీ తినలేకపోతున్నాడు. తాగలేకపోతున్నాడు.

జిమ్మర్‌మేన్ నాలుగురోజులుండి వెళ్లిపోయాడు.

అపర్ణను ప్రైవేటు నర్సింగ్‌హోమ్‌కు మార్చారు. ఇప్పుడామె అవుటాఫ్ డేంజర్.



## వెంటనే

''నేను చచ్చిపోయాక వెంటనే పెళ్లి చేసుకుంటారా?'' అంది మంచం మీద రోగంతో బాధపడుతున్న భార్య

''వెంటనే సంబంధాలు దొరకొద్దూ'' అన్నాడు భర్త.

-జి. వాసు (ఖమ్మం)

జిమ్మర్‌మేన్ ఇచ్చిన సూచనల ప్రకారం నర్సింగ్‌హోమ్ డాక్టర్లు ట్రీట్ చేసారు.

నాలుగువారాల్లో ఆమె డిస్చార్జ్ అయింది.

కానీ కాలిన ముఖం, సగం మూసుకుపోయిన కన్ను-

ఆమె లేబరేటరీకి వెళ్లింది.

ఇంక్యుబెటర్‌లో ఆ వైరస్ వుంచిన ప్లేటు కనబడలేదు.

అంజయ్య సంతోషంగా అన్నాడు.

''అమ్మా! మీరొచ్చారు. కానీ పాపం అయ్యగారే''

అపర్ణ శేషగిరిని చూడడానికి వెళ్లింది.

మంచానికి అతుక్కుపోయి వున్నాడు.

బలమైన అతని శరీరం ఎముకలగూడులా తయారయింది.

అపర్ణను చూసి ముఖం తిప్పుకున్నాడు.

''సారీ శేషగిరీ! నీ ఈ స్థితికి కారణం నేనే. అంతుబట్టని ఆ వైరస్ నీలో ప్రవేశపెట్టాను. దానికి ట్రీట్‌మెంట్ ఇక కనుక్కోవాలి. ఆ ప్రయత్నంలో వున్నా.''

శేషగిరి బలహీనంగా చెయ్యి ఎత్తి 'వెళ్లిపో' అన్నట్టు సౌంజ్ఞ చేసాడు.

''వెళతాను. కొన్నినెలలు నీకు కనబడను. నా కాలిపోయిన ముఖం, కన్ను ప్లాస్టిక్ సర్జరీ ద్వారా నయం చెయ్యవచ్చుని జర్మనీ డాక్టర్ చెప్పాడు. నీకు చికిత్స నా ఖర్చుతో చేయిస్తా. నా పేపర్స్ మా లేబ్ వాళ్లు కొని పేటెంటు చేసారు. వాళ్లు తయారుచేసే మెడిసిన్ నీకే ఇస్తారు ముందు. కానీ...సారీ... నువ్వు మునుపటి శేషగిరివి కాలేవు. ఇలాగే వుంటావు జీవితాంతం. అదృష్టం బాగుంటే ఏమో? నా పిల్లల్ని హాస్టల్‌లో చేర్చాను. గుడ్‌బై శేషగిరీ''

అపర్ణ కంటిలో సన్నటి కన్నీటి తెరని తుడిచేసుకుంది.

తను చేసిన పని తప్పొ రైటా అని ఆమె ఆలోచించలేదు.

న్యాయం అనేది వుంటే శేషగిరిలో మార్పు రావాలి.

అదే అతని కళ్లు తెరిపించాలి.